## 6,7 తేదీల్లో పాల్తూరులో జరిగే దేవమ్మదేవి దేవరకు విచ్చేయండి

**-మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డిను ఆహ్వానించిన విడపనకల్లు సొసైటీ బ్యాంకు ఛైర్మెన్ బి.శ్రీరాములు**

**ఉరవకొండ, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**


మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డికు ఆహ్వాన పత్రికను అందిస్తున్న దృశ్యం

ఈనెల 6,7 తేదీల్లో రెండు రోజులపాటు విడపనకల్లు మండలం పాల్తూరు గ్రామంలో జరిగే దేవమ్మదేవి ఊరు దేవర కార్యక్రమానికి విచ్చేయాలని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డిను విడపనకల్లు సొసైటీ బ్యాంకు ఛైర్మెన్ బి.శ్రీరాములు ఆహ్వానించారు. సోమవారం ఆయన జిల్లా కేంద్రం అనంతపురంలోని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి స్వగృహానికి కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లి ఆయనకు శాలువాకప్పి పూలమాలతో సన్మానించి ఆహ్వాన పత్రికను అందించారు.

## డెంగ్యూ, మలేరియా నివారణకు చర్యలు చేపట్టండి

**-సమీక్షలో జిల్లా మలేరియా అధికారి డి.ఓబులు**

**ఉరవకొండ, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**


వైద్యులకు సూచనలిస్తున్న జిల్లా మలేరియా నివారణ అధికారి డి.ఓబులు

డెంగ్యూ, మలేరియా జ్వరాలు ప్రబలకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా మలేరియా అధికారి డి.ఓబులు సూచించారు. పట్టణంలోని ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిలో సోమవారం ఆయన వైద్యులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డి.ఓబులు మాట్లాడుతూ ఆసుపత్రి పరిధిలోని గ్రామాల్లోని వార్డుల్లో వైద్య ఆరోగ్యశాఖ, పంచాయతీ సిబ్బందితో కలిసి దోమల నివారణ చర్యలు చేపట్టాలన్నారు. పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించేలా చూడాలన్నారు. ఫీవర్ సర్వే నిర్వహిస్తూ వారానికి ఒకరోజు తప్పక డ్రై డే పాటించేలా చేయాలన్నారు. ప్రతిరోజూ వైద్య ఆరోగ్య సిబ్బంది వెక్టార్ కంట్రోల్ ఐ జెనిక్ యాప్‌లో వైద్య ఆరోగ్య సిబ్బంది నిత్యం వార్డుల్లో పర్యటించి అపరిశుభ్రత, దోమలకు నిలయమైన మురికి ప్రాంతాల ఫోటోలను అప్‌లోడ్ చేయాలని వాటిని సచివాలయ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బందితో కలిసి శుభ్రం చేయించి ప్రజలకు అవగాహన కల్పించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ అదనపు మలేరియా నివారణ అధికారి జి.గిరిధర్‌రెడ్డి, ఉరవకొండ డివిజన్ మలేరియా అధికారి బత్తుల కోదండరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శరీరంపై స్పర్శలేని రాగి మచ్చలు కుష్టు వ్యాధి కావచ్చు..!

**ఉరవకొండ, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**


కుష్టు వ్యాధిపై అవగాహన కల్పిస్తున్న ఆరోగ్య సిబ్బంది

శరీరంపై స్పర్శలేని రాగి మచ్చలు కుష్టు వ్యాధి కావచ్చని వాటిని ఎవరూ నిర్లక్ష్యం చేయవద్దని రాకెట్ల పీహెచ్‌సీ హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్.యండి.షఫీ అన్నారు. జనవరి 30 తేదీ నుండి ప్రారంభమైన కుష్టు వ్యాధి గుర్చి ప్రచార, అవగాహన కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల పరిధిలోని పెద్దముష్టూరులో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కుష్టు వ్యాధి మైకో బ్యాక్టీరియమ్ లెప్రే అనే బ్యాక్టీరియా వల్ల వస్తుందని అన్నారు. ముఖము, చెవులు, వీపు మీద నొప్పిలేని బుడిపెలు, కనురెప్పలు, కనుబొమ్మల వెంట్రుకలు రాలిపోవడం, ముక్కుదూలం అణిగిపోయి ఉండటం లాంటి లక్షణాలు ఉంటే కుష్టు వ్యాధిగా భావించి వైద్యులను సంప్రదించాలన్నారు. ఈ వ్యాధి బహుళ ఔషధ చికిత్స ద్వారా పూర్తిగా నయం చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సీఓ భగవాన్‌దాస్, హెల్త్ అసిస్టెంట్ రఘునాధ్, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఖరీఫ్, రబీ పంటలు నష్టపోయిన రైతులకు పరిహారమిచ్చి ఆదుకోవాలి

**-తహశీల్దార్‌కు విన్నవించిన సీపీఎం నాయకులు**

**ఉరవకొండ, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**


వినతిపత్రం అందిస్తున్న సీపీఎం నాయకులు

గత ఖరీఫ్, రబీ సీజన్‌లో పంటలు నష్టపోయిన రైతులకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ఆధారంగా పంటనష్ట పరిహారం ఎకరాకు 50వేల రూపాయలను కనీసం 10 ఎకరాలకు అందించి పంట రుణాలన్నీ మాఫీ చేయాలని వజ్రకరూరు మండల సీపీఎం నాయకులు విరుపాక్షి, సుధాకర్, సత్తి, మద్దిలేటి, నరసింహులు కోరారు. సోమవారం వారు వజ్రకరూరు తహశీల్దార్ మహమ్మద్ రఫీకు ఈ మేరకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరువు నివారణకు 10వేల కోట్ల రూపాయల ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలని, రైతుల పంట రుణాలు, బంగారు రుణాలు ఒకేసారి మాఫీ చేయాలని, పంట రుణాలు రీ షెడ్యూల్‌చేసి 5 లక్షల వరకు మార్టిగేజ్ లేకుండా ఇవ్వాలని, పెట్టుబడి సాయాన్ని కుటుంబం ఆధారంగా కాకుండా ఎకరాల ఆధారంగా కనీసం ఎకరాకు 10వేల రూపాయలను 10 ఎకరాల వరకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

**-కంటిలో శుక్లం ఆపరేషన్లకు పలువురి ఎంపిక**

**ఉరవకొండ, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**


కంటి పరీక్షలు నిర్వహిస్తున్న కంటి వైద్యులు డాక్టర్ ఫాతిమా

పట్టణంలోని రామలింగ చౌడేశ్వరి దేవాంగ కళ్యాణ మండపంలో సోమవారం దేవాంగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కర్నూల్‌కు చెందిన సుశీల నేత్రాలయ, సాయి ఎడ్యుకేషనల్ సొసైటీ వారిచే జరిగిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన కనిపించింది. సుశీల నేత్రాలయ ఆసుపత్రికి చెందిన సూపర్‌వైజర్ నాగార్జున పర్యవేక్షణలో కంటి వైద్యులు డాక్టర్ ఫాతిమా సిబ్బందితో కలిసి వందలాది మందికి కంటివైద్య పరీక్షలు నిర్వహించి కంటిలో శుక్లం ఆపరేషన్ల కోసం పలువురిని ఎంపికచేసి కర్నూల్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షుడు చంగల మహేష్, ఉపాధ్యక్షులు మిడతల విశ్వనాధ్, గౌరవ అధ్యక్షులు మిడతల చంద్రమౌళి, జాయింట్ సెక్రెటరీ చంగల అమరేష్, మేనేజర్ అంపాపతిని చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## నెలనెలా జీతాలు ఇవ్వకుంటే కుటుంబాలను ఎలా పోషించుకోవాలి

**-1వ తేదీ నుండి కొనసాగుతున్న ఆర్‌డబ్ల్యూఎస్ సీపీడబ్ల్యూ స్కీమ్ కార్మికుల సమ్మె**

**ఉరవకొండ, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**


స్పందన కార్యక్రమంలో అధికారులకు వినతిపత్రం అందిస్తున్న సీపీడబ్ల్యూ స్కీమ్ కార్మికులు

తమకు నెలనెలా జీతాలు ఇవ్వకుంటే కుటుంబాలను ఎలా పోషించుకోవాలని ఆర్‌డబ్ల్యూఎస్ సీపీడబ్ల్యూ స్కీమ్ కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 1వ తేదీ నుండి సమ్మెలోకి వెళ్లిన కార్మికులు సోమవారం స్థానిక మండల తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము గత 24 సంవత్సరాలుగా 23 మంది ఉరవకొండ బహుళార్థక సాధక రక్షిత నీటి సరఫరా పథకం నుండి పనిచేస్తున్నామన్నారు. మాకు గడిచిన 7 నెలలుగా జీతాలు, ఇ.పి.ఎస్. ఇ.ఎస్.ఐ తదితర సౌకర్యాలను కాం ట్రాక్టర్ తమకు చెల్లించడం లేదన్నారు. దీంతో తమ కుటుంబాల పోషణ కష్టంగా మారిందని తమకు నెల నెలా జీతాలు వచ్చేలా చేయాలని కోరారు. 7 నెలల జీతాలను పెంచి ఇవ్వాలని, ఇ.పి.ఎఫ్ 2 సంవత్సరాలు కట్టాలని, ఇ.ఎస్.ఐ ప్రమాద బీమా కల్పించాలని, ఆప్కాబ్ లోనికి విలీనం చేయాలని, గుర్తింపు కార్డులు అందరికీ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు కె.శ్రీనివాసులు, యం.త్యాగమూర్తి, జి.రామాంజినేయలు, సి.కేశవ, ఎస్.చిన్నబాబు, యు.మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతిదేవి విగ్రహ పాక్షిక ధ్వంసంపై కేసు నమోదు

**- యుపీఎస్ సీఐ యం.తిమ్మయ్య యాదవ్**

**ఉరవకొండ, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**

మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలోగల సరస్వతిదేవి విగ్రహం పాక్షిక ధ్వంసం ఘటనపై క్రైం నంబర్ 33/2024గా కేసు నమోదు చేయడం జరిగిందని యుపీఎస్ సీఐ యం.తిమ్మయ్య యాదవ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విగ్రహం ధ్వంసం విషయం తెలియగానే పాఠశాలకు వెళ్లి విగ్రహాన్ని పరిశీలించామని ఇది ఆకతాయిల పని అయి ఉండవచ్చునని పాఠశాల సిబ్బంది తెలిపారన్నారు. అయినా ప్రధానోపాధ్యాయుల ద్వారా పిర్యాదు తీసుకొని కేసు నమోదు చేశామని విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని వదలబోమని దర్యాప్తు ముమ్మరం చేస్తామన్నారు.

## నూతన ఎస్సైని సత్కరించిన వైకాపా శ్రేణులు...

**డి.హీరేహాళ్, ఫిబ్రవరి 05 ప్రభాతవార్త:**


ఎస్సైని సన్మానిస్తున్న వైకాపా శ్రేణులు...

మండల కేంద్రంలో ఉన్న పోలీస్‌స్టేషన్లో నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన గురుప్రసాద్‌రెడ్డిని మండల వైకాపా శ్రేణులు మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. సోమవారం వారు స్థానిక పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని ఎస్సైని ఆత్మీయంగా పరిచయం చేసుకొని మండలంలో విధులు సక్రమంగా నిర్వహించి శాంతి భద్రతలను కాపాడి మెరుగైన పరిపాలనా అందిస్తారన్న విశ్వాసం వ్యక్తం చేశారు. ముందుగా ఎస్సైకి శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు ఛైర్మెన్ బోజరాజ్‌నాయక్, మండల వైసీపీ కన్వీనర్ ఎం.వన్నూరుస్వామి, జిల్లా వైసీపీ ఉపాధ్యక్షులు రాళ్ల తిమ్మారెడ్డి, మండల బిసిసెల్ అధ్యక్షుడు పులకుర్తి చంద్ర, మురడి ఆంజినేయస్వామి దేవస్థానం మాజీ ధర్మకర్త పద్మనాభరెడ్డి, వైస్ ఎంపిపి బళ్లారి లింగప్ప, గ్రామ సర్పంచులు శ్రీనివాస్‌రెడ్డి, ఓబుళాపురం సర్పంచ్ మల్లికార్జున, రుద్రేష్,వన్నూరుస్వామి, కల్యం నాగరాజు, పరమేష్, కాదలూరు హనుమంతరెడ్డి, శివరామరెడ్డి, మల్లికేత్తి మల్లికార్జున, గంగన్న, బొమ్మన్న, ఎంపిటిసి సభ్యులు కల్యం సురేష్, శివలింగ, సుజి మహేష్, ఎర్రిస్వామి, గోవింద, తిప్పేస్వామి, వైసీపీ నాయకులు మైనార్టీ నాయకులు రహంతుల్లా, గొల్ల సురేష్, నల్లబండ్ల వంద్రప్ప, ఈశ్వరరెడ్డి, నాగయ్య, వెంకటేష్‌రెడ్డి, హెచ్.కె.హనుమంతరెడ్డి, రామన్న, బీమరెడ్డి, ఖాసీంపీర, జిల్లాయూత్ కార్యదర్శి లోకేష్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## జగన్ సిద్ధం సభను విజయవంతం చేయండి.. మెట్టు

**గుమ్మఘట్ట, ఫిబ్రవరి 05 ప్రభాతవార్త:**


సమన్వయకర్త మెట్టుతో చర్చిస్తున్న మండల నాయకులు

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జగన్ సిద్ధం అనే కార్యక్రమం కోసం జిల్లాకు వస్తున్నారని ఈ కార్యక్రమాన్ని వైకాపా నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని ఏపిఐఐసి ఛైర్మెన్, వైకాపా నియోజకవర్గం సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం రాయదుర్గంపట్టణంలోని మెట్టుస్వగృహంలో ఎంపిపి, జడ్పిటిసి, సర్పంచులు, ఎంపిటిసిలు, వైకాపా కన్వీనర్, కార్యకర్తలు, వార్డు మెంబర్లు, గృహ సారథులతో కలిసి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడినడ రాబోతున్నాడని అందుకు కార్యకర్తలు, నాయకులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి దిశగా వైకాపా ప్రభుత్వం అడుగులు వేస్తోందని, కార్యకర్తల్లో ఆనందం అవధులు లేకపోతున్నాయని, ఈ ఐదు సంవత్సర పాలనలో మరో ఐదు సంవత్సరాలు ప్రజలకు మంచి సుపరిపాలన అందించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో విధాలుగా సంక్షేమ పథకాలను అందిస్తూ ప్రజలకు ఇంటి వద్దకే పాలన వైకాపా ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందన్నారు. మండల వ్యాప్తంగా పెద్ద ఎత్తున కార్యకర్తలు ఈ కార్యక్రమానికి తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రీవెన్స్ అధ్యక్షులు గుమ్మఘట్ట మండల కన్వీనర్ గౌని లక్ష్మీకాంతరెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్మన్ గౌని ఉపేంద్రారెడ్డి, ఎంపిపిలు, సర్పంచ్‌లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, వైయస్‌ఆర్‌సీపీ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పుట్టపర్తి తహశీల్దార్‌గా వేణుగోపాల్

**పుట్టపర్తిరూరల్, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త**


బాధ్యతలు స్వీకరించిన తహశీల్దార్ వేణుగోపాల్

ఎన్నికల బదిలీల దృష్ట్యా జిల్లా కేంద్రమైన పుట్టపర్తి మండల తహశీల్దార్‌గా వేణుగోపాల్ సోమవారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. కర్నూలు జిల్లా గోనెగండ్ల మండలంలో పని చేస్తున్న వేణుగోపాల్ బదిలీపై పుట్టపర్తికి రావడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలకు ఎళ్ళవేళలా అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అనంతరం రెవెన్యూ సిబ్బంది ఆయన కు పుష్పగుచ్చాలు అందించి స్వాగతంపలికారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# స్పందన ఫిర్యాదు దారులకు త్వరితగతిన న్యాయం చేయండి





జిల్లా ఎస్‌పికి పుష్పగుచ్ఛం అందిస్తున్న పోలీసు అధికారులు


స్పందన ఫిర్యాదులను స్వీకరిస్తున్న జిల్లా ఎస్‌పి




**పుట్టపర్తి, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త**

స్పందన కార్యక్రమం ద్వారా ఫిర్యాదులు అందించే ప్రతి ఒక్క ఫిర్యాదికి సత్వరం న్యాయం చేయాలని శ్రీసత్యసాయిజిల్లా ఎస్పి ఎస్.వి. మాధవరెడ్డి సంబంధిత అధికారులకు సూచించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం నందు నిర్వహించిన స్పందన కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ప్రజలతో 37 అర్జీలను స్వీకరించారు. ఎస్పియే స్వయంగా అర్జీదారుల సమస్యలను అడిగి తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి వారికి సత్వర న్యాయం చేయాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో అదనపుఎస్పి ఎన్.విష్ణు, లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

**సమర్థవంతంగా పని చేయండి :** ఇటీవల నూతనంగా బదిలీపై వచ్చిన పోలీసు అధికారులు సమర్థవంతగా పని చేసి ప్రజల్లో మంచిపేరు సంపాదించాలని శ్రీసత్యసాయి జిల్లా ఎస్పి ఎస్.వి.మాధవ రెడ్డి సూచించారు. ఈసి ఆదేశాల మేరకు తిరుపతి, చిత్తూరు, కర్నూలు, అనంతపురం జిల్లాల నుండి పలువురు సిఐ, ఎస్ఐలు శ్రీసత్యసాయి జిల్లాకు బదిలీపై వచ్చారు. ఈ మేరకు సోమవారం ఎస్పి ఛాంబర్ నందు వారు జిల్లా ఎస్పిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పి వారికి పలు సలహాలు, సూచనలు చేశారు. ఎస్పి కలసిన వారిలో హిందూపురం 1టౌన్, మడకశిర అప్‌గ్రేడ్ సిఐ ఈరన్న, మనోహర్, సునీత, ప్రవీణ్‌కుమార్, బుక్కపట్నం, అగళి ఎస్ఐలు సురేష్‌బాబు, వీరేష్‌లు ఉన్నారు.

## బోరు బావికొరకు భూమిపూజ

**బుక్కపట్నం, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త**


బోరు బావి త్రవ్వేందుకు భూమిపూజ చేస్తున్న దృశ్యం

మండల కేంద్రమైన బుక్కపట్నం లోని చౌడేశ్వరీ దేవి ఆలయంలో బోరు బావి త్రవ్వేందుకు ఎంపిపి శ్రీధర్ రెడ్డి, జడ్పిటిసి శ్రీలత గోవర్ధన్ రెడ్డిలు, సర్పంచ్ నాగలక్ష్మి రాజులు కొబ్బరికాయలు కొట్టి భూమి పూజ చేశారు. దేవాలయం అభివృద్ధి కొరకు తమ వంతుగా మరింత కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి పతంజలిస్వామి, ఈశ్వర్,నాగభూషణ,నారాయణస్వామి,కార్యకర్తలు పాల్గొన్నారు.

## విష గుళికలు మింగి ఆత్మహత్యాయత్నం

**ధర్మవరం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**


చికిత్స పొందుతున్న రామచంద్ర

ధర్మవరం మండలం పోతుకుంట గ్రామానికి చెందిన రామచంద్ర కూలి మగ్గం నేసుకుంటూ ముగ్గురు కూతుర్లతో జీవనం కొనసాగిస్తూ ఉన్నాడు. రామచంద్ర తండ్రి లేట్ రాముడు ఇద్దరు భార్యలు కాగా రెండో భార్య భాగ్య లక్ష్మి నరసమ్మతో కుటుంబ వ్యవహారాల విషయంలో ఒకరినొకరు వాదులాడుకున్నారు. ఈ క్రమంలో మనస్థాపానికి చెందిన రామచంద్ర ఇంట్లో ఎవరూ లేని సమయంలో విషగుళికలు మింగి ఆత్మహత్య యత్నం చేసుకోబోయాడు దాన్ని గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడంతో ప్రమాదం నుంచి బయటపడినట్లు వైద్యులు తెలిపారు.

## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలంటూ మంత్రి పెర్నినానికి వినతి

**పుట్టపర్తి, జనవరి 05, ప్రభాతవార్త**


మంత్రి పెర్ని నానికి వినతిపత్రం సమర్పిస్తున్న దృశ్యం


ప్రిన్సిపుల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న దృశ్యం

ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ వైఎస్‌ఆర్‌టిఎ నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి పి.వి.రమణారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డిలు విద్యాశాఖమంత్రి పెర్నినాని విజయవాడలో కలసి వినతిపత్రం సమర్పించారు. అలాగే విద్యాశాఖ ప్రిన్సిపుల్ సెక్రెటరీ ప్రవీన్ ప్రకాష్‌కు కూడా ఎమ్మెల్సీ కల్పలతా రెడ్డి, వైఎస్‌ఆర్‌టిఎ రాష్ట్ర అధ్యక్షులు అశోక్‌కుమార్ రెడ్డిలతో కలసి ఐఆర్, పెండింగ్ బకాయిలు, జిపిఎస్‌లో మార్పుల గురించి చర్చించినట్లు శ్రీసత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి పి.వి.రమణరెడ్డిలు తెలియజేశారు.

## జిల్లా ఉన్నత పాఠశాలకు క్రికెట్ సామాగ్రి వితరణ

**బెలుగుప్ప, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పూర్వపు విద్యార్థులు రూ.24వేలు విలువ చేసే క్రికెట్ సామాగ్రిని వితరణ చేశారు. ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్, డ్రిల్ టీచర్ రాజశేఖర్, ఉపాధ్యాయ బృందం వారికి అభినందించారు.

## పదవి బాధ్యతలు చేపట్టిన తహశీల్దారు

**బెలుగుప్ప, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**


బాధ్యతలు తీసుకుటున్న తహశీల్దారు హెచ్.హరినాథ్‌రావు

నూతనంగా హెచ్ హరినాథరావు తహశీల్దారుగా పదవీ బాధ్యతలు చేపట్టారు. తహశీల్దారు కార్యాలయంలోని సిబ్బంది శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా తహశీల్దారు హెచ్.హరినాథ్ మాట్లాడుతూ.. కర్నూలు జిల్లా ఆలగడ్డ నియోజకవర్గం నుంచి బెలుగుప్పకు రావడం వల్ల ఎన్నికల్లో ఎలాంటి ఘర్షణలు లేకుండా ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు.

## కర్ణాటక సరిహద్దు చెక్‌పోస్టును ఆకస్మిక తనిఖీ చేసిన డిఎస్‌పి

**విడపనకల్లు, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**


వాహనాలను తనిఖీ చేస్తున్న డిఎస్‌పి

రాష్ట్రంలో త్వరలో జరగనున్న ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర డిజిపి ఉత్తర్వుల మేరకు అనంతపురం జిల్లా ఎస్పి అన్బురాజన్ ఆదేశాల మేరకు గుంతకల్లు డిఎస్‌పి శివభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో గుంతకల్లు సబ్ డివిజన్ పరిధిలో వున్న విడపనకల్లు, డోనేకల్ కర్ణాటక రాష్ట్ర సరిహద్దులను సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఇందులో భాగంగా అక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో డిఎస్‌పి మాట్లాడుతూ ఆయా చెక్‌పోస్టుల నుండి అనుమతులు లేని అక్రమమద్యం, డబ్బులు రవాణాకాకుండా చూడాలని ఆయన తెలియచేశారు. ఈకార్యక్రమంలో ఉరవకొండరూరల్‌సిఐ ప్రవీణ్‌కుమార్, విడపనకల్లు ఎస్ఐ ఖాజాహుస్సేన్, సెబ్ ఎస్ఐ మధుసూదన్‌రెడ్డి, కమర్షియల్ ట్యాక్స్‌సిబ్బంది, పోలీసు సిబ్బంది, సెబ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బెలుగుప్ప పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన డిఎస్పీ శివభాస్కర్‌రెడ్డి

**బెలుగుప్ప, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**


పోలింగ్ బూతులను పరిశీలిస్తున్న డిఎస్పీ శివభాస్కర్‌రెడ్డి

మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను డిఎస్పీ శివభాస్కర్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఎలాంటి ఘర్షణలు లేకుండా గ్రామాల్లో శాంతి భద్రతలను కాపాడుతామని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 185, 186, 187 పోలింగ్‌బూతులను పరిశీలించారు. అనంతరం మండలాల్లో ఎలాంటి అసాంఘీక కార్యకలాపాలు చోటు చేసుకోకుండా చూడాలని ఎ స్ఐకి సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐ ప్రవీణ్‌కుమార్, ఎస్ఐ జి.శివ, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరం తహశీల్దారుగా రమేష్‌బాబు బాధ్యతలు

**ధర్మవరం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**


తహశీల్దారుగా బాధ్యతలు స్వీకరిస్తున్న రమేష్‌బాబు

ధర్మవరం తహశీల్దారుగా విధులు నిర్వర్తిస్తున్న యోగేశ్వరి దేవి సొసైటీ భూముల విషయంలో సస్పెండ్ అయిన విషయసం విధితమే. గతరెండు వారాలుగా ఆపోస్ట్ ఖాళీగా ఉన్న పోస్టు డిప్యూటీ తహశీల్దారుగా విధులు నిర్వహిస్తున్న ఈశ్వరయ్యాఐ అధికారుల సూచన మేరకు ఇన్‌చార్జ్‌ఎఫ్‌ఎసి నిర్వర్తిస్తున్న క్రమంలో ఎన్నికల సమయం నేపథ్యంలో సాధారణ బదిలీల్లో భాగగా వైఎస్‌ఆర్‌సిపి జిల్లా ఒంటిమిట్ట తహశీల్దారుగా విధులు నిర్వహిస్తున్న రమేష్‌బాబు నేడు ధర్మవరం తహశీల్దారుగా బాధ్యతలు చేపట్టారు. ఆయన మాట్లాడుతూ.. విధి నిర్వాహణలో ప్రజలకు అందుబాటులోఉంటూ తర్వాత సమస్యలు పరిష్కరించే దిశగా అందుబాటులో ఉంటా అన్నారు.

## కనగానపల్లి ఎస్సైగా మల్లికార్జునరెడ్డి బాధ్యతల స్వీకరణ

**కనగానపల్లి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సోమవారం నూతన ఎస్సై మల్లికార్జునరెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈయన ఓడిసి మండలంలో ఎస్సైగా పని చేస్తూ బదిలీపై ఇక్కడికి రావడం జరిగింది. ఇక్కడ పని చేస్తున్న ఎస్సై హనుమంతరెడ్డి అవినీతికి పాల్పడినాడనే అభియోగంతో ఏసిబి అధికారులు ఆయన్ని అరెస్టు చేసి జైలుకు పంపారు. నూతన ఎస్సై మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ.. మండలంలో శాంతి భద్రతలు ప్రతిష్టంగా నిర్వహించేందుకు అహర్నిశలు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## నూతన తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరణ

**కంబదూరు,పిబ్రవరి 5,ప్రభాతవార్త:**


నూతన తహశీల్దార్‌గా నిత్యానంద బాబు

మండల నూతన తహశీల్దార్‌గా సోమవారం నీత్యానంద బాబు బాధ్యతలు స్వీకరించారు.గతంలో ఆయన తిరుపతి కలెక్టరేట్‌లో తహశీల్దార్‌గా పని చేశారు.కావున ప్రస్తులం ఎన్నికల బధిలలో భాగంగా వచ్చిన నిత్యానంద బాబు కంబదూరు తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టారు.ఈక్కడ పనిచేసిన నయాజ్ అహ్మద్ చిత్తూరు జిల్లాకు బధిలి అయ్యారు.ఈ సందర్భంగా నూతన తహశీల్దార్‌కు కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికారు.

## రానున్న ఎన్నికల్లో వైసిపిని గెలిపించండి

-కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి



పథకాలను వివరిస్తున్న సాయిప్రతాప్‌రెడ్డి

**తాడిపత్రిరూరల్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**

రానున్న ఎన్నికల్లో మరోమారు వైసిపిని గెలిపించాలని యువనాయకులు కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన మండలంలోని గోపాల్‌రెడ్డికాలనీ, గన్నెవారిపల్లి గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని ప్రతి ఇంటికి వెళుతూ ప్రజలకు ప్రభుత్వం నుండి అందుతున్న పథకాలను వివరించడంతో పాటు వారి సమస్యలను తెలుసుకున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని వివరించారు. వృద్ధులను ఫించన్లు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వచ్చే ఎన్నికల్లో మరోమారు వైసిపి ప్రభుత్వాన్ని గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## ప్రత్యేక అలంకరణలో శ్రీబుగ్గరామలింగేశ్వరుడు

**తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**



ప్రత్యేకంగా అలంకరించిన శ్రీబుగ్గరామలింగేశ్వర స్వామి, శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారిని అలంకరించిన దృశ్యం

పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన పురాతన శ్రీబుగ్గరామ లింగేశ్వరస్వామి ఆలయంలో సోమవారం స్వామివారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం స్వామివారికి అర్చకులు చంద్రశేఖర్‌శర్మ, నందు స్వామి, రామకృష్ణశర్మలు పంచామృతాభిషేకాలు నిర్వహించి స్వామివారిని వెండి ముఖ కవచం, వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేక ంగా అలంకరించారు. శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారిని మహేష్‌శర్మ, రవిశర్మ, తేజస్వామి, గంగాధర్ శర్మలు వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయస్వామికి, నవగ్రహాలకు శంకరయ్యశర్మ, గిరిశర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.

## భక్తులకు అన్నదాన కార్యక్రమం



భోజనం వడ్డిస్తున్న దృశ్యం

**పుట్లూరు, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**

మండలంలోని శ్రీమద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వద్ద సోమవారం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గత 17 సోమవారాలుగా దాతల సహకారంతో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఆలయం అభివృద్ధి చేయడానికి గాను ప్రతి సోమవారం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరుగుతోందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాతలు ఎంవి సుబ్బయ్య, ఎం.గంగాధర్, రామాంజినేయరెడ్డి, రమేష్‌శెట్టి, ఆర్.ఓబులేసు, బిజెపి శింగనమల నియోజకవర్గం కో కన్వీనర్ కుందూ శ్రీనివాసులరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన సిఐ



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న సిఐ, ఎస్‌ఐలు

**పుట్లూరు, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**

మండలంలోని చింతకుంట, కందికాపుల, ఏ.కొండాపురం, సూరేపల్లి, అరకటవేముల, కడవకల్లు, సంజీవపురం గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను సోమవారం సిఐ సుబ్రమణ్యం, ఎస్ఐ హేమాద్రి పరిశీలించారు. త్వరలో జరగనున్న ఎన్నికల నేపథ్యంలో ముందస్తుగా పోలింగ్ కేంద్రాలను వారు పరిశీలించారు.

## వైసిపితోనే సంక్షేమం

**తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**



వృద్ధురాలితో మాట్లాడుతున్న సాయిప్రతాప్‌రెడ్డి

వైసిపి ప్రభుత్వంతోనే సంక్షేమం సాధ్యమని యువనాయకులు కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని 28వవార్డులో సోమవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలుకరిస్తూ వారి యోగక్షేమాలతో పాటు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ప్రభుత్వం నుండి అందుతున్న పథకాలను వివరించారు. వృద్ధులను ఫించన్లు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని ఆయన వివరించారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైసిపిని ఆశీర్వదించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## నూతన తహశీల్దార్‌గా జయప్రసాద్

**యల్లనూరు, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**



తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన జయప్రసాద్

యల్లనూరు మండల తహశీల్దార్‌గా జయప్రసాద్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా ఇక్కడ విధులు నిర్వహిస్తున్న తహశీల్దార్ సుమతి నంద్యాల జిల్లాకు బదిలీపై వెళ్లారు. ఆ స్థానంలో నంద్యాల జిల్లాలో విధులు నిర్వహిస్తున్న జయప్రసాద్ బాధ్యతలు చేపట్టారు.

## తాడిపత్రిలో హత్య కుట్ర భగ్నం

-ఒకరి అరెస్ట్, వేటకొడవలి స్వాధీనం

**తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**



వివరాలు వెల్లడిస్తున్న డిఎస్‌పి గంగయ్య

ఓ వివాహితతో చనువుగా వుంటూనే ఆమె భర్తను కడతేర్చాలని యత్నించి పోలీసులకు చిక్కిన వైనం తాడిపత్రిలో చోటు చేసుకుంది. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘటనకు సంబంధించి వివరాలను డిఎస్‌పి గంగయ్య వివరించారు. గుంతకల్లు మండలం నక్కనదొడ్డి గ్రామానికి చెందిన నిందితుడు గోపాల భాస్కర్‌కు ఉరవకొండకు చెందిన ఓ వివాహితతో మూడేళ్ల కిందట ఫేస్‌బుక్‌లో పరిచయం ఏర్పడింది. అప్పటి నుండి ఇద్దరూ చనువుగా వుండేవారు. ఈ క్రమంలో తన భర్త, ముగ్గురు పిల్లలు సహా ఆమె పరిచయమైన 15 రోజులకే తాడిపత్రిలో కాపురం పెట్టింది. అప్పటి నుండి గోపాలభాస్కర్‌కు ఆ మహిళ మధ్య సాన్నిహిత్యం ఏర్పడింది. ఈ విషయంలో ఆమె భర్త గొడవపడేవారు. అంతేకాకుండా ఇతనితోను గొడవలకు దిగేవాడు. ఇద్దరి మధ్య అడ్డుగా వున్న ఆమె భర్త నాగరాజును ఎలాగైనా కడతేర్చాలని గోపాల భాస్కర్ బావించాడు. తనకు పరిచయం వున్న చాలా మందితో ఈ విషయంపై చర్చించి నాగరాజును చంపాలని అందుకు కిరాయి ఇస్తానని చెప్పినప్పటికి వారందరూ ససేమిరాఅన్నారు. ఎవరూ ముందుకు వచ్చేలా లేరని బావించి అతను ఒక్కడే కొడవలితో నరికి చంపాలని నిర్ణయించుకున్నాడు. నాగరాజు ప్రతి రోజు ఉదయం 9గంటల సమయంలో సాయిలక్ష్మి అపార్ట్‌మెంట్ వద్ద అంగడిలో బీడీలు కొనుగోలు చేసేందుకు వస్తాడని తెలుసుకుని ఈ రోజు ఉదయం కొడవలితో సిద్ధంగా వున్నాడు. ఈ సమాచారం అందుకున్న తాడిపత్రి సిఐ లక్ష్మీకాంతరెడ్డి డిఎస్‌పి గంగయ్య ఆదేశాల మేరకు సిబ్బందితో వెళ్లి గోపాల భాస్కర్‌ను అరెస్ట్ చేసి హత్య కుట్రను భగ్నం చేశారు. దీంతో జిల్లా ఎస్‌పి అన్బురాజన్ సిఐతో పాటు సిబ్బందిని అభినందించారు.

## 32వవార్డులో బాబు షూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ



కాలనీలో పర్యటిస్తున్న జె.సి అశ్మిత్‌రెడ్డి

**తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**

పట్టణంలోని 32వవార్డు శ్రీనివాసపురంలో సోమవారం తెలుగుదేశం పార్టీ తాడిపత్రి నియోజకవర్గం ఇన్‌చార్జ్ జె.సి అశ్మిత్‌రెడ్డి పర్యటించారు. బాబు షూరిటీ – భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఆయన వార్డులో పర్యటిస్తూ ప్రజలను ఆప్యాయంగా పలుకరిస్తూ యోగక్షేమాలు, వారి స్థితిగతులు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, జె.సి అనుచరులు, అభిమానులు, జనసేన నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు పంట నష్టపరిహారం చెల్లించాలి



డిప్యూటి తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

**పుట్లూరు, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**

2023 ఖరీఫ్, రబీ సీజన్‌లో వర్షాభావం వల్ల పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే పంట నష్టపరిహారం చెల్లించాలని ఏపి రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటి తహశీల్దార్ మల్లేష్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖరీఫ్, రబీలో వేరుశనగ, పత్తి, కంది, ఆముదం, జొన్న, కొర్ర, మొక్కజొన్న, సజ్జ, పొద్దుతిరుగుడు, మినుము, పెసర, ఆలసంద, సోయాబీన్స్, పప్పుశనగ పంటలను సాగుచేసి నష్టపోయారన్నారు. హెచ్‌ఎల్‌సి హంద్రీనీవా కింద సాగు అయిన పంటలకు పూర్తి అయ్యే వరకు నీరు అందించకపోవడంతో వరి, మిరప పంటలు నష్టపోయాయన్నారు. గత ఖరీఫ్‌లో వర్షాలు రాక పెట్టుబడి పెట్టి 6 వేల కోట్ల రూపాయలకు పైగా నష్టపోతే ప్రభుత్వం మాత్రం 1,79,815 హెక్టార్లలో పంట నష్టం జరిగినట్లు అంచనా వేశారన్నారు. దీని ప్రకారం జిల్లాకు 251 కోట్ల నష్టపరిహారం ప్రభుత్వం ప్రకటించిందని ఇది కూడా ప్రభుత్వం చెల్లిస్తుందో లేదో అనే ఆందోళనలో రైతులు వున్నారన్నారు. అప్పుల్లో కూరుకపోయి పంటలు సాగుచేయడం కూడా భారంగా మారిందన్నారు. అతివృష్టి, అనావృష్టి కారణంగా పంటలు దెబ్బతిని పెట్టుబడి కూడా రాకపోవడంతో రైతులు అప్పుల్లో కూరుకపోయి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మీద విశ్వాసం కోల్పోయి గత నాలుగు సంవత్సరాలుగా జిల్లాలో వందలాది మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారన్నారు. కావునా జిల్లాలో రైతులను ఆదుకోవడానికి ఎకరాకు 50 వేల రూపాయల పంట నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపి రైతు సంఘం మండల కార్యదర్శి వెంకటచౌదరి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సూరి, రైతు సంఘం నాయకులు భాస్కర్‌రెడ్డి, పెద్దయ్య, నాగభూషణం, శ్రీనివాసులు, మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ సీజ్

**పుట్లూరు, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**



ఇసుక ట్రాక్టర్‌ను సీజ్ చేసిన దృశ్యం

మండలంలోని కడవకల్లు గ్రామం సమీపంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఒక ఇసుక ట్రాక్టర్‌ను సోమవారం సీజ్ చేసినట్లు ఎస్ఐ హేమాద్రి తెలిపారు. సీజ్ చేసిన ట్రాక్టర్‌ను గనులశాఖ అధికారులకు అప్పగించినట్లు ఎస్ఐ తెలిపారు.

## జూదరుల అరెస్ట్

**పుట్లూరు, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**

మండలంలోని కడవకల్లు గ్రామ శివారులో పేకాట ఆడుతున్న వారిని సోమవారం అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ హేమాద్రి తెలిపారు. పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడులు జరిపి పేకాట ఆడుతున్న వారిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 1360 రూపాయల నగదు స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. గ్రామాల్లో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతుంటే తమకు సమాచారం అందచేయాలని ఎస్ఐ కోరారు.

## కార్మికుల సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వం

- ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి



డీటికి వినతిపత్రం ఇస్తున్న ఏఐటియుసి నాయకులు

**ఓబుళదేవరచెరువు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**

వైకాపా ప్రభుత్వం కార్మికుల సంక్షేమాన్ని విస్మరించి వారి జీవితాలతో చలగాటం ఆడుతోందని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు ప్రభుత్వంపై మండిపడ్డారు. ఏఐటియుసి ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులకు ఇంటి పట్టాలు ఇవ్వాలని సోమవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం మ్యానిఫేస్టోలో ఇచ్చిన అంశాలను 99 శాతం పూర్తిచేశామని అసత్య ప్రచారాలు చేస్తోందన్నారు. 99 శాతం పూర్తి చేసిఉంటే అంగన్‌వాడీలు, సర్వశిక్షా అభియాన్ ఉద్యోగులు, యానిమేటర్లు, సీసిలు, భవన నిర్మాణ కార్మికులు ఇలా అన్ని వర్గాల ప్రజలు ఎందుకు రోడ్డుపై బైఠాయించి ఆందోళనలు చేయాల్సిన అవసరం ఎముందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ చూసినా ప్రతి రోజూ ఆందోళనలు కొనసాగుతూనే ఉన్నాయన్నారు. కేవలం ప్రచార ఆర్భాటాలు తప్ప ఆచరణలో చూపడంలో ప్రస్తుత ప్రభుత్వం విఫలం అయిందని ఆరోపించారు. గత కొన్ని నెలలుగా భవన నిర్మాణ కార్మికులకు ఇంటి పట్టాలు ఇవ్వాలని అడుగుతున్నా అధికారుల్లో చలనం లేదన్నారు. వెంటాపురం గ్రామ పంచాయితీ పరిధిలో సర్వే నెంబర్ 11లో ప్రభుత్వ భూమి ఇంటి పట్టాలు ఇవ్వాలన్నారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి ప త్రాన్ని డిటీ జాకీర్ హుసేన్‌కు అందచేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి చలపతి, భవన నిర్మాణ కార్మికులు తిరుపాల్ నాయక్, రమణ, గంగరాజు, కదిరప్ప, గంగులప్ప, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహశిల్దార్‌గా రామకుమారి

**తలుపుల,ఫిబ్రవరి05,ప్రభాతవార్త**



మండల నూతన తహశిల్దార్‌గా సోమవారం రామకుమారి బాధ్యతలు చేపట్టారు.గతంలో కడప జిల్లా దువ్వూరు మండలంలో పని చేస్తూ సాదారణ ఎన్నికలు బదిలీలో బాగంగా తలుపుల మండలానికి బదిలీపై వచ్చారు.ఇక్కడ పని చేస్తున్న తహశిల్దార్ శ్రీదర్ చిత్తూరు జిల్లా రామకుప్పంకు బదిలీపై వెళ్ళారు.ఈ సందర్భంగా నూతన మండల తహశిల్దార్ మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి సమస్యలు లేకుండా బాధ్యతలు నిర్వహిస్తానని తెలిపారు.సిబ్బంది ప్రజలకు అందుబాటులో సమస్యలు పరిష్కరించాలని సూచించారు.మండంలోని ప్రతి పోలింగ్ స్టేషన్‌ను పరిశీలిస్తానన్నారు.

## ఎస్సైగా వంశీకృష్ణ బాధ్యతల స్వీకరణ



**ఓబుళదేవరచెరువు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**

ఓడీచెరువు మండల సబ్ ఇన్‌సెప్కెటర్‌గా వంశీకృష్ణ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా చేపట్టిన బదిలల్లో ఇక్కడ పనిచేస్తున్న ఎస్సై మల్లికార్జునరెడ్డి కనగానిపల్లికి బదిలి అయ్యారు. ముదిగుబ్బలో విధులు నిర్వహిస్తున్న వంశీకృష్ణను ఓడిసి ఎస్సైగా నియమించడంతో ఆయన విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.... మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు పెద్దపీట వేస్తాననన్నారు. గ్రామాల్లో మద్యం విక్రయాలు, అక్రమ మద్యం రవాణా, నాటుసారా తయారీ, పేకాట, ఇతర అసాంఘిక కార్యకలాపాలు సాగించేవారిపై ఉక్కుపాదం మోపుతానని ఈ సందర్భంగా ఎస్సై పేర్కొన్నారు. ఏఎస్సైలు రమణారెడ్డి, కిశోర్‌రెడ్డి, హెడ్‌కానిస్టేబుల్ వెంకటేష్, వెంకటాముడు, కానిస్టేబుల్లు లోకేష్, ప్రతాప్, వినయ్, అంజితో పాటు పలువురు రాజకీయ నాయకులు ఎస్సైకు శుభాకాంక్షలు తెలియచేశారు.

## కార్మికులకు ఇంటి పట్టాలు ఇవ్వాలని వినతి



డీటికి వినతిపత్రం అందచేస్తున్న కార్మికులు

**ఓబుళదేవరచెరువు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**

ఇల్లు లేని భవన నిర్మాణ కార్మికులకు ఇంటి పట్టాలు ఇవ్వాలని సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం డిప్యూటి తహశీల్దార్ జాకీర్ హేసేన్, ఆర్ఐ నాగేంద్రకు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు శ్రీరాములు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు ఇంటి పట్టాల కోసం 7 రోజులుగా తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరహార దీక్షలు చేస్తున్నా ఇంత వరకూ అధికారులు, ప్రజాప్రతినిధులుగాని అటు వైపు కన్నెత్తి చూడలేదన్నారు. కార్మికుల పట్ల ప్రభుత్వం వివక్ష చూపుతోందన్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి ఇల్లులేని కార్మికులకు, దిన కూలీలకు ఇంటి పట్టాలు ఇవ్వాలని వినతి పత్రం అందచేశారు. కార్యక్రమంలో సిపియం నాయకులు రమణ, భవన నిర్మాణ సంఘం మండల అధ్యక్షుడు కిష్టప్ప, కార్యదర్శి రవి, కార్మికులు శ్రీనివాసులు, చాంద్‌బాష, రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిడిఓను కలిసిన ఎంపిపి రమణారెడ్డి



ఎంపిడిఓ రాణెమ్మను మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపిపి రమణారెడ్డి

**నల్లచెరువు, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని మండల అభివృద్ధి కార్యాలయంలో నూతనంగా పదవి భాధ్యతలు చేపట్టిన ఎంపిడిఓ రాణెమ్మను నల్లచెరువు మండల ఎంపిపి రమణారెడ్డి సోమవారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. మండల అభివృద్ధి కోసం ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని ఎంపిపి రమణారెడ్డి, మండల అభివృద్ధి అధికారి రాణెమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ తిరుపాల్ నాయక్, మండల కార్యాలయ సిబ్బంది, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## గోరంట్ల తహశీల్దార్‌గా అక్బల్ భాషా

**గోరంట్ల,ఫిబ్రవరీ 5,ప్రభాతవార్త**



మండల తహశీల్దార్ విధులు నిర్వహజిస్తున్న రంగనాయకులు చిత్తూరు జిల్లాకు బధిలి కావడంతో నూతన తహశీల్దార్‌గా అక్బల్ భాషా భాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రజల భూసమస్యలు పరిష్కరించేందుకు ఎల్లవేలలా అందుబాటులో ఉంటామన్నారు. మండలంలోని ప్రజలు ఏసమస్యలో ఉన్న నన్ను సంప్రదించాలని ప్రజా సమస్యల పరిస్కారికి కృషి చేస్తానని తెలిపారు.

## వాలంటీర్ వ్యవస్థ ప్రజలకు గొప్ప వరం

**తనకల్లు, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త:**



తిరుపతిలోని బర్డ్ ఆసుపత్రికి వెళ్ళి పెన్షన్ అందజేస్తున్న శివకుమార్

మండల పరిధిలోని పోలం కృష్ణారెడ్డి అనే వృద్ధుడు ఆరోగ్య సరిగా లేనందున తిరుపతి బర్డ్ హాస్పెటల్ నందు కాళ్ల చికిత్స పొందుతున్నాడు. ఆయన 1వ తేదిన పెన్షన్ తీసుకోవడానికి రాలేకపోయినందున ఆయన పరిస్థితి గమనించి బాలసముద్రం గ్రామ వాలంటీర్ వాల్మీకి నక్కల శివకుమార్ తిరుపతికి వెళ్ళి పెన్షన్ అందించడం జరిగింది. ఈ సంధర్భంగా పెన్షన్‌దారుడు కృష్ణారెడ్డి మాట్లాడుతూ నాకు ఆరోగ్య పరిస్థితి సరిగా లేనందున నేను నడవలేకపోతున్నానని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వాలంటీర్ వ్యవస్థ పెట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రతి నెల 1వ తారీకు తలుపులు తట్టి మరీ పెన్షన్ ఇవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఏ ముఖ్యమంత్రి చేయలేనంత ముసలి ముతక వాళ్ళకు ఇంటి దగ్గరికి పెన్షన్ అందించడం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడిడకే దక్కిందన్నారు. ఆయనకు మేమందరం రుణపడి ఉన్నామన్నారు. రాబోయే ఎన్నికలలో మరల జగన్‌మోహన్‌రెడ్డి గెలిపిస్తామని వారన్నారు.

## కూలడానికి సిద్దంగా ఉన్న విధ్యుత్ స్థంభం

**నంబులపూలకుంట, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త:**



పడిపోవడానికి సిద్దంగా ఉన్న విధ్యుత్ స్థంభం

మండల పరిధిలోని టిఎన్‌పల్లి ప్రదాన రహదారి ప్రక్కన గత కొన్నిరోజులుగా విధ్యుత్ స్థంభం ఒక ప్రక్కలకి పూర్తిగా వాలిపోయి పడిపోవడానికి సిద్దంగా ఉంది. భవిష్యత్తులో ప్రాణనష్టం జరగకుండా విధ్యుత్ శాఖ అధికారులు త్వరితగతిన చొరవ తీసుకొని కొత్త విధ్యుత్ స థంభంను ఏరా ్పటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## నూతన తహశీల్దార్‌గా వెంకట సుబ్బయ్య

**అమరాపురం,ఫిబ్రవరి 5,ప్రభాతవార్త**



నూతన తహశీల్దార్‌కు సన్మాన దృశ్యం

అమరాపురం మండల తహశీల్దార్‌గా వెంకట సుబ్బయ్య ను నాయమిస్తు ప్రభుత్వం ఉత్తర్వులు జారి చేసింది.కడప జిల్లా నుండి ఇక్కడికి బదీలిపై వచ్చిన వెంకట సుబ్బయ్య బాధ్యతలను సోమవారం స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న తహశీల్దార్ రమేష్ బాబు ధర్మవరంనకు బధీలిపై వెళ్లారు. ఈ సందర్భంగా అమరాపురం మండల టిడిపి కన్వీనర్ ఎన్.గణేష్, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు జయకుమార్,రాష్ట్ర బీసి సెల్ సాధికారిక కమిటి సభ్యులు మంజునాథ్,యువనాయకులు నాగోనిపల్లి మంజునాథ్‌లు కలసి నూతన తహశీల్దార్‌కు సన్మానించడంతో పాటు మండల సమస్యలు ఆయనకు విన్నవించారు.మండల సమస్యలపై తహశీల్దార్‌లో చర్చించడం జరిగింది. ఇక్కడ పని చేస్తున్నటువంటి రమేష్ బాబు ధర్మవరం వెల్లడంతో ఆయనకు సన్మానం చేశారు.ఈ సందర్భంగా ఆర్ఐ గిరియప్ప,సిబ్బంది ఉన్నారు.

## ఘనంగా శ్రీ సాయి విద్యానికేతన్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు



బహుమతులు అందజేసుతన్న దృశ్యం

**అమరాపురం,ఫిబ్రవరి 5,ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని శ్రీ సాయి విద్యానికేతన్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలను సోమవారం పాఠశాల యాజమాన్యం మరియు వక్కలిగ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వివిధ ఆటల పోటీలలో విజేతలుగా నిలచిన విదార్థులకు వక్కలిగ సేవా సంఘం నాయకుడు ఎన్.ఆర్.హనుమంతరాయప్ప మరియు పాఠశాల కరస్పాండెంట్ సిహెచ్ హనుమంతరాయ ప్రధాన ఉపాధ్యయరాలు అనిత,తిప్పేస్వామి తదితరులు బహుమతులను అందజేశారు.అనంతరం పాఠశాల విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని కళానైపుణ్యతను ప్రధర్శించారు.ఈ సందర్బంగా తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని విద్యార్థుల కళను తిలకించారు.ఈ కార్యక్రమం నందు కరస్పాండెంట్ సిహెచ్ హనుమంతరాయ మాట్లాడుతూ విద్యార్థులకు నైపుణ్యతతో కూడిన విద్యాను అందించడానికి కృషి చేస్తామని అందుకు తల్లిదండ్రుల ప్రోత్సహం కూడా చాలా అవసరమన్నారు.ఈ కార్యక్రమంల ఒక్కలిగ సేవా సంఘం నాయకులు మంజునాథ్,వీరకేతరాయప్పలతో పాటు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## సిద్దం సభను విజయవంతం చేయండి

- నాయకులకు,కార్యకర్తలకు దిశా నిర్ధేశం చేసిన తలారి రంగయ్య



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

**కంబదూరు,ఫిబ్రవరి 5,ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ఎన్నికల శంఖారావం సిద్దం సభను విజయవంతం చేయాలని అనంతపురం జిల్లా ఎంపి కళ్యాణదుర్గం వైకాపా సమన్వయ కర్త తలారి రంగయ్య నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.సోమవారం కంబదూరు మండల కేంద్రంలోని స్థానిక మల్లేశ్వర స్వామి ఆలయ సమీపంలో తలారి రంగయ్య నాయకులు, కార్యకర్తలు,అభిమానులతో కలసి ఆత్మీయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా తలారి రంగయంయ మాట్లాడుతూ ఈ నెల 10వ తేది అనంతపురం జిల్లా కేంద్రానికి సిద్దం సభలో భాగంగా ముఖ్య మంత్రి వైస్ జగన్‌మోహన్‌రెడ్డి విచ్చేస్తున్న సందర్బంగా ఈ సభకు ప్రతి ఒక్క వైసిపి నాయకులు,కార్యకర్తలు వేలాదిగా తరలి వచ్చి సిద్దం కార్యక్రమాన్ని విజయప్రదం చేయాలని కోరారు.అనంతరం అయన చంద్రబాబుపై విమర్శలు గుప్పించారు.14 సంవత్సరాల ముఖ్య మంత్రిగా ఉన్న చంద్రబాబు ఏపి ప్రజలకు చేసింది శూన్యం అన్నారు.ఈ రోజు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి హాయాంలో బడుగు.బలహీన వర్గాలకు ఏలాంటి అవనీతి లేకుండా కోట్ల రూపాయాలను వెచ్చించి వాలంటీరు వ్యవస్థ ద్వారా సంక్షమ్ర పథకాలను అందిస్తున్నారని పేర్కొన్నారు.గ్రామాల ముంగిటకే ప్రభుత్వ పాలన తెయ్యిన ఏకైక ముఖ్య మంత్రిగా సిఎం జగన్‌మోహన్‌రెడ్డి చరిత్రలో మిగిలిపోతారన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

